క్లుప్తంగా

పేదలకు సామగ్రి పంపిణీ

కడెం: మండల కేంద్రంలోని కల్వరి ఆశీర్వాద ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో ఆదివారం కడెంలో చాపలను పంపిణీ చేశారు. మండల కేంద్రంలో కనీసం ఉండేందుకు ఇళ్లు లేని, ఇరవై మంది ఆదివాసీలకు కూర్చొనే చాపలు పంపిణీ చేసినట్లు పాస్టర్ పాల్ కరుణాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు ముబారక్, గౌసోద్దీన్, కౌసర్ తదితరులు ఉన్నారు.

యువజన విభాగం జిల్లా అధ్యక్షుడిగా చిన్నయ్య



నియామకపత్రం అందిస్తున్న హరీశ్

నిర్మల్‌చైన్‌గేట్: తెలంగాణ ముదిరాజ్ మహాసభ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడిగా సోన్ మండల కేంద్రానికి చెందిన శ్రీ బర్మ చిన్నయ్య ముదిరాజ్ నియమితులయ్యారు. ఆదివారం నిర్మల్‌లో చిన్నయ్యకు నియామక పత్రాన్ని ఆ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పాతర్ల హరీశ్ ముదిరాజ్ అందజేశారు. ఎమ్మెల్సీ బండ ప్రకాశ్ ముదిరాజ్ ఆదేశాల మేరకు నియామక ప్రక్రియ నిర్వహించినట్లు పేర్కొన్నారు.

నేడు వర్క్‌షాప్

ఖానాపూర్: కడెంలోని ఫంక్షన్‌హాల్‌లో సోమవారం బూత్ స్వశక్తికరణ్ అభియాన్‌లో భాగంగా ఖానాపూర్ అసెంబ్లీ వర్క్‌షాప్ ఉంటుందని.. బీజేపీ మండలాధ్యక్షుడు టేకు ప్రకాశ్ తెలిపారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ వర్క్‌షాప్‌నకు అల్పకాలిక విస్తారకులతోపాటు మండల కోఆర్డినేటర్లు, శక్తి కేంద్ర ప్రముఖ్‌లు, సహ ప్రముఖ్‌లు హాజరు కావాలని కోరారు.

మహిళలంతా సంఘటితం కావాలి



ప్రదర్శనలో పాల్గొన్న మహిళలు

ఖానాపూర్: మహిళలంతా సంఘటితమై.. ఢిల్లీలో రైతులు సాధించిన విజయాన్ని ప్రేరణగా తీసుకొని హక్కులు సాధించుకోవాలని పీవో డబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ల లక్ష్మి అన్నారు. ఆదివారం పట్టణంలోని విద్యానగర్‌లో మహిళా దినోత్సవ సభను నిర్వహించారు. మహిళలపై దాడులకు వ్యతిరేకంగా మహిళా దినోత్సవ స్ఫూర్తితో పోరాడాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు సమత, జిల్లా సహాయ కార్యదర్శి మల్లక్క, భీమక్క, స్రవంతి, లక్ష్మి తదితరులు ఉన్నారు.

భూమిపూజ



భూమిపూజ చేస్తున్న నాయకులు

నిర్మల్‌టౌన్: జిల్లాకేంద్రంలోని సోఫినగర్‌లో భట్రాజ్ సంఘ భవనానికి ఆదివారం ఆ సంఘం సభ్యులు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో బట్రాజ్ సంఘం అధ్యక్షుడు ఆనంద్‌రాజు, స్థానిక కౌన్సిలర్ మతిన్, సంఘం కాలనీ అధ్యక్షుడు లక్ష్మణ్ రాజు, శ్రీరామరాజు, సంతోష్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులు ప్రారంభం

ముధోల్: మండల కేంద్రంలో ఉపాధిహామీ పథకం కింద మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆదివారం సర్పంచ్ వెంకటాపూర్ రాజేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉలూమ్ నుంచి రామాగౌడ్ ఇంటి వరకు రోడ్డు నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో వార్డుసభ్యులు బాబన్న, నాయకులు మక్బూల్, ఇబ్రహీం, రమాకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు హోలీ సంబురాలు



సంబరాల్లో మహిళలు

నిర్మల్‌టౌన్: జిల్లాకేంద్రంలోని ప్రియదర్శినినగర్‌లో శ్రీ చక్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో ముందస్తు హోలీ సంబరాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక గండిరామన్న హరితవనంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని సందడి చేశారు.

ముధోల్: మండలవ్యాప్తంగా యువకులు, చిన్నారులు ఆదివారం జాజిరి ఆడుతూ సందడి చేశారు. సోమవారం నుంచి మంగళవారం సాయంత్రం వరకు హోలి పండుగ వేడుకలను గ్రామాల్లో జరుపుకోనున్నారు.

అ‘పూర్వ’ సమ్మేళనం



మామడలో కలుసుకున్న పూర్వవిద్యార్థులు



ఖానాపూర్: మస్కాపూర్‌లో ఉపాధ్యాయులతో పూర్వవిద్యార్థులు

మామడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 2005-06లో పదోతరగతి చదివిన విద్యార్థులు, ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ జెడ్పీఎస్ఎస్‌లో 2001-02లో పదోతరగతి విద్యార్థులు ఆదివారం అపూర్వ సమ్మేళనం ఏర్పాటు చేశారు. చాలా ఏళ్ల తర్వాత కలుసుకున్నారు. ఒకరికొకరు యోగక్షేమాలు తెలుసుకుని గురువులతో కలిసి పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనంతరం గురువులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆయా కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు గుణాజి, వెంకన్న, చక్రధర్, రవీందర్‌సింగ్, నఫేఖాన్, జయశ్రీ, ఉపాధ్యాయులు రమణయ్యచారి, కరిపె రాజ్‌కుమార్, విజయ్‌కుమార్, కృష్ణమూర్తి, కుల శేఖర్, వెంకటరమణ, రజాక్, మోహన్‌రెడ్డి, షేక్ ఇమామ్, మురళి పాల్గొన్నారు.

- మామడ/ ఖానాపూర్

అటెన్షన్ ప్లీజ్.. గుంతతో పొంచి ఉన్న ముప్పు



లోకేశ్వరం: మండలంలోని సాథ్‌గాం నుంచి పెండ్‌పల్లి వెళ్లే మార్గంలో రోడ్డు కోతకు గురై ప్రమాదకరంగా మారింది. వానాకాలంలో భారీ వర్షాలకు కల్వర్టు వద్ద ఏర్పడిన గుంతతో ముప్పు పొంచి ఉంది. ప్రమాదాలు జరగక ముందే గుంతను పూడ్చివేయాలని వాహనదారులు కోరుతున్నారు.

ప్రశ్నించాల్సిన అధికారి: రఘువంశీ, పీఆర్ ఏఈ, లోకేశ్వరం ఫోన్: 9550607360

అడుగంటిన భూగర్భజలాలు

- ఎండుతున్న పంటలు
- ఆందోళనలో మొక్కజొన్న రైతులు



దార్ కుభీర్‌లో నీరు సరిపోక ఎండిపోతున్న మొక్కజొన్న పంట

కుభీర్: ఎండలు మండుతుండటంతో బోరుబావుల్లోని భూగర్భజలాలు అడుగంటుతున్నాయి. దీంతో రైతులు తమ పంటలను రక్షించుకునేందుకు అవస్థలు పడుతున్నారు. బోరుబావులను నమ్ముకొని పంటలు సాగు చేసిన ఆయా గ్రామాల రైతులు ఆందోళన చెందుతున్నారు.

కుభీర్ మండలంలో 41 జీపీలు ఉన్నాయి. దార్‌కుభీర్, రాజురా, కుభీర్, పార్డి(కె) తదితర గ్రామాల్లో భూగర్భజలాలు అడుగంటి బోరుబావులు పనిచేయక పూతదశలో ఉన్న మొక్కజొన్న పంటలు ఎండిపోతున్నాయి. మండలంలో సుమారు నాలుగు వేల ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగు చేయగా ఇప్పటి వరకు 500 ఎకరాల్లో పంట ఎండిపోయింది. తక్కువ ఖర్చు ఎక్కువ లాభం వస్తుండటంతో ఈసారి రబీలో కూడా మొక్కజొన్న పంట సాగు చేశారు. ఊహించని విధంగా బోరుబావులు ఎండిపోవడంతో రైతులు భయాందోళన చెందుతున్నారు.

భగీరథ ప్రయత్నాల్లో రైతులు..

చేతికి వస్తుందనుకున్న మొక్కజొన్న పంట కళ్ల ముందే ఎండుతుండటంతో రైతులు ప్రత్యామ్నాయ మార్గాలు వెతుకుతున్నారు. కొందరు పక్కచేను రైతులను బతిమిలాడుకొని నీళ్ల తమ పంటలకు పెట్టుకుంటున్నారు. మరికొందరు మళ్లీ బోర్లు వేస్తున్నారు. అయినా ఎక్కువ శాతం నీళ్లు పడక బోర్లు ఫెయిల్ అవుతున్నాయి. మరికొందరు వాగులో పొక్లెయిన్‌తో గుంతలు తవ్వి మోటార్ల ద్వారా చేన్లకు నీరు అందిస్తున్నారు. ఏయే మార్గం లేని రైతుల పంటలు ఎండుతున్నాయి. దార్‌కుభీర్‌లో రాజన్న, విఠల్, న్యాకపు సాయన్న, సిందే గంగాధర్, సిందే విఠల్ అనే రైతుల మొక్కజొన్న పంటలు పూర్తిగా ఎండిపోయాయి. కుభీర్‌లో దుర్గాసింగ్, కె.సాయినాథ్,



దార్‌కుభీర్‌లో ఫెయిలైన బోర్

రాజురాలో తొడ మారుతి, చిక్కాల పర్బన్న అనే రైతుల పంటలు ఎండిపోయాయి.

రూ.రెండు లక్షలు నష్టపోయా



ఆరు ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగు చేశా. రెండుసార్లు నీటి తడులు అందిస్తే పంట చేతికివచ్చేది. ఈలోపు మా బోరుబావి ఎండిపోయింది. పంట కళ్ల ముందే ఎండుతుండటం చూసి రూ.50వేలతో బోరు వేయించుకున్నా. అది ఫెయిలైంది. పెట్టుబడులతో కలిపి సుమారు రూ.రెండు లక్షల వరకు నష్టపోయా.

– సిందే గంగాధర్, దార్‌కుభీర్

పూత దశలో ఎండిపోయింది



నాలుగు ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగు చేశా. పూత దశలోనే నా బోరు ఎండిపోయింది. అష్టకష్టాలు పడి పర్లాంగు(200 మీటర్ల) దూరంలో ఉన్న నాగేష్ ఇండస్ట్రీస్‌లో బోరు నుంచి పైపులు వేసుకొని పంటలకు నీరు పెట్టుకుంటున్నా.

– దొంతుల గంగాధర్, కుభీర్

ప్రభుత్వం దృష్టికి సమస్య

గతేడాది మూడు వేల ఎకరాల్లో మొక్కజొన్న పంట వేయగా ఈ సంవత్సరం నాలుగు వేల ఎకరాల్లో పంట సాగు చేశారు. చాలా మంది రైతులు బోర్‌లు ఎండిపోవడంతో నష్టపోయామని తెలిపారు. ఈ సమస్య ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం.

– వికార్ హైమద్, ఏవో, కుభీర్

ప్రశాంతంగా ‘పథ సంచలన్’



సుభద్రవాటికలో ధ్వజ వందనం చేస్తున్న స్వయం సేవకులు

- భైంసాలో దారి పొడవునా స్వయంసేవకులపై పూలవర్షం
- ప్రధాన కూడళ్ల వద్ద పోలీసు బందోబస్తు

భైంసాటౌన్: ఆర్ఎస్ఎస్ భైంసా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో నిర్వహించిన శారీరక్ ప్రదర్శన ప్రశాంతంగా జరిగింది. హైకోర్టు షరతుల మేరకు కార్యక్రమం కొనసాగింది. ముందుగా మధ్యాహ్నం 2 గంటలకు స్థానిక సుభద్రవాటిక ఆవరణలో ఆర్ఎస్ఎస్ స్వయంసేవకులు సమావేశమై ధ్వజవందనం చేశారు. అనంతరం అక్కడి నుంచి శారీరక్ ప్రదర్శన్‌లో భాగంగా భగత్‌సింగ్‌చౌక్, వివేకానంద చౌరస్తా, కుభీర్ రోడ్డు, పద్మావతి కాలనీ, మున్సిపల్ కార్యాలయం ముందు నుంచి వినాయక్ నగర్ మీదుగా తిరిగి భగత్‌సింగ్‌చౌక్, ఐబీ చౌరస్తా, శివాజీ చౌరస్తా, ఆర్టీసీ డిపో మీదుగా సుభద్రవాటికకు చేరుకున్నారు. అనంతరం ధ్వజారోహణ చేసి, స్వయం సేవకులు పలు ప్రదర్శనలు చేపట్టారు. అంతకుముందు జిల్లా సంఘచాలక్ నూకల విజయ్‌కుమార్, ఇతిహాస్ సంకలన సమితి భాగ్యనగర్ సంభాగ్ ప్రధాన కార్యదర్శి ఇందుశేఖర్, నగర సంఘచాలక్ సాదుల కృష్ణదాస్, ముఖ్య అతిథి గాడె మహేశ్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. పథ సంచలన్ దారి పొడవునా స్వయంసేవకులపై మహిళలు, పురుషులు పూలవర్షం కురిపించారు. కాగా పథ సంచలన్ నేపథ్యంలో పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. సాయంత్రం ప్రధాన వక్త సందేశంతో కార్యక్రమం ముగిసింది. కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రమాదేవి, రామారావ్‌పటేల్, మోహన్‌రావు పటేల్ హాజరయ్యారు.



పాల్గొన్న బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రమాదేవి



బందోబస్తులో పోలీసులు

ముధోల్‌లో సీవోఈ ప్రవేశపరీక్ష

ముధోల్: మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఆదివారం నిర్వహించిన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్(సీఓఈ) 2023–24 ప్రవేశపరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి నిర్వహించిన ఈ పరీక్షకు 483 మంది విద్యార్థులు హాజరవాల్సి ఉండగా 433 మంది హాజరైనట్లు ప్రిన్సిపాల్ రఫీవోద్దీన్ తెలిపారు. 24 మంది విద్యార్థులకో ఇన్విజిలేటర్ చొప్పున 21 మంది ఇన్విజిలేటర్లతోపాటు డిపార్టుమెంట్ అధికారిగా ప్రేమ్‌కుమార్ విధులు నిర్వర్తించారు. జిల్లా నలుమూలల నుంచి కేంద్రానికి గంట ముందే హాజరయ్యారు.

అందుబాటులో లేని వైద్యులు

నర్సాపూర్(జి): మండల కేంద్రానికి చెందిన పిట్ల మహేశ్ అనే యువకుడు బాత్‌రూంలో కాలు జారి పడటంతో అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. బాధిత కుటుంబసభ్యులు గమనించి వెంటనే మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ వైద్యులెవరూ అందుబాటులో లేరు. దీంతో అక్కడి నుంచి నిర్మల్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నాడు. మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి ఉన్నప్పటికీ వైద్యులు లేకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఘనంగా బీరప్ప ఉత్సవాలు



బోనం వద్ద భక్తులు

ఖానాపూర్: మండలంలోని తర్లపాడ్ గ్రామంలో బీరప్ప ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఆదివారం బియ్యం సుంకు పట్టుట, తదితర కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పురవీధుల గుండా బైండ్లోళ్ల నృత్యాలతో బోనాలతో ఊరేగింపుగా ఆలయానికి వెళ్లారు. కరీంనగర్ జిల్లా బీర్ల పూజారి అమరగొండ భిక్షపతితోపాటు తిరుపతి, బండారి శ్రీనివాస్, బైరి మల్లేశ్ కళాబృందం కార్యక్రమాలు చేపట్టారు. సోమవారం బీరప్ప–కమరాతి కల్యాణం, మంగళవారం జాతర ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు పెద్ది నర్సయ్య, పెద్ది బీరయ్య, పెద్ది మల్లేశ్, నర్సయ్య తెలిపారు.

ఆధ్యాత్మికం

కనుల పండువగా బ్రహ్మోత్సవాలు

లోకేశ్వరం: భక్తుల కోరికలు తీర్చే లక్ష్మీనారాయణస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు మండలంలోని బాగాపూర్ గ్రామంలో కనుల పండువగా కొనసాగుతున్నాయి. ఆదివారం శాంతిపాఠం, స్థాపిత దేవత పూజ, సూక్త హవనం, చండీహోమం, మహా సుదర్శన హోమం, హారతి నివేదితన, మంత్ర పుష్పం, ప్రసాద వితరణ కార్యక్రమాలను వేద పండితులు సంతోశ్ జోషి నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

గజ్జలమ్మదేవికి పూజలు

కుంటాల: కుంటాల ఇలవేల్పు శ్రీ గజ్జలమ్మ, ముత్యాలమ్మ, మహాలక్ష్మీ ఆలయాల్లో ఆదివారం భక్తుల సందడి నెలకొంది. మహారాష్ట్రలోని నాందేడ్, ధర్మబాద్, భోకర్, మల్కాజాం, శివుని, అప్పారావుపేట్ ప్రాంతాల భక్తులు ఆలయానికి తరలివచ్చారు. గురుస్వామి జక్కని గజేందర్, అర్చకుడు మహేశ్ ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకం, అలంకరణ పూజ చేపట్టారు. పల్లకిసేవలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాదం అందజేశారు.

ఆలయ వార్షికోత్సవం

ఖానాపూర్: పట్టణంలోని సాయిబాబా ఆలయ సమీపంలో ఆదివారం కాంచెరు పెద్దమ్మతల్లి ఆలయ ప్రథమ వార్షికోత్సవం నిర్వహించారు. ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలో అర్చకులు మల్లేశ్ యజ్ఞం, పూర్ణాహుతి, తదితర పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో పోతరాజులు విన్యాసాలు ఆకట్టుకోగా.. పెద్ద పట్నం వేసి పలువురు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

రైతుబజార్‌లో..

కూరగాయలు	కిలో(రూ.లో)
టమాటా	20
వంకాయ	50
బెండకాయ	40
పచ్చిమిర్చి	60
కాకరకాయ	50
బీరకాయ	70
క్యారెట్	80
గోరుచిక్కుడు	60
కొత్తిమీర	100
అల్లం	50
ఎల్లిగడ్డ	60
ఉల్లిగడ్డ	20
ఆలుగడ్డ	20

- నిర్మల్‌టౌన్

సినిమాలు



తిరుమల : సార్

నారాయణ: బలగం

ఆకట్టుకున్న వార్షికోత్సవం



కల్లూర్‌లో విద్యార్థుల ప్రదర్శన

కుంటాల: మండలంలోని కల్లూర్ వాసవీ జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాల 19వ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన డ్యాన్సులు, ప్రదర్శించిన నాటికలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు కష్టపడి చదవాలని చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ సాయిలు, గట్టుపల్లి శ్రీనివాస్, డైరెక్టర్లు హరిప్రసాద్, జానకీరాం తదితరులు పాల్గొన్నారు.

తానూరు: మండల కేంద్రంలోని వాగ్దేవి పాఠశాలలో శనివారం రాత్రి వార్షికోత్సవం నిర్వహించారు. విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. దీనికి ఎంఈవో సుభాశ్ హాజరై మాట్లాడారు. ప్రణాళికతో చదివి వందశాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. ప్రిన్సిపాల్ అరవింద్‌రెడ్డి, అవినాశ్, ఎస్సై విక్రమ్, మాధవ్‌రావ్ పటేల్ తదితరులు ఉన్నారు.



ఆకర్షణీయంగా అంగన్‌వాడీ కేంద్రం

నేడు



నాడు

చిన్నారులకు పూర్వప్రాథమిక విద్య అందించే అంగన్‌వాడీ కేంద్రాలను అధికారులు ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నారు. నిర్మల్‌రూరల్ మండలం కొండాపూర్ గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలను ఆకట్టుకునేలా గోడలపై రంగురంగుల బొమ్మలు, ఆకట్టుకునేలా పలు రకాల చిత్రాలను గీయించారు. నాడు వెలవెలబోయిన కేంద్రం నేడు సుందరంగా దర్శనమిస్తోంది.

- సాక్షి ఫొటోగ్రాఫర్, నిర్మల్